Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# 'వేయిపడగలు' నవలలో ముఖ్య స్త్రీ పాత్రలు - స్వభావం, మనస్తత్వం: ఒక విశ్లేషణ

**P.Prasoona**
Lecturer in Telugu,St Anns Degree College for Women,Mallapur , Hyderabad,Telangana

## వ్యాస సంగ్రహం :

తెలుగు నవలా సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'వేయిపడగలు' ఒక విశిష్టమైన నవల. 'వేయిపడగలు'లో భారతీయ సనాతన ధర్మాన్ని వివరిస్తూనే మన సంస్కృతి కాలగమనములో క్షీణతను ప్రధాన ఇతివృత్తంగా ఈ నవలలో చూడవచ్చు. 'వేయిపడగలు'లో స్త్రీ పాత్రలను అధ్యయనం చేస్తే ఒక ముఖ్యమైన సూత్రం స్పష్టమవుతుంది. సంస్కృతి పుస్తకాలలో మాత్రమే నిలవదు; అది వ్యక్తుల జీవనంలో నిలుస్తుంది. ఆ జీవనాన్ని ఎక్కువగా మోసేది కుటుంబం. కుటుంబాన్ని ఎక్కువగా మోసేది స్త్రీ. వెయిపడగలు నవలలో స్త్రీ పాత్రలను విశ్వనాథ కేవలం వ్యక్తిగత పాత్రలుగా కాకుండా సంస్కృతి నిల్వలుగా కూడా నిర్మించారు.ఈ నవలలోని ముఖ్యమైన స్త్రీ పాత్రలు అరుంధతి, గిరిక, పసిరిక పాత్రల స్వభావం, మనస్తత్వం విశ్లేషణ చేసుకోవడం ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం

**Key words**

1. ఉపోద్ఘాతం
2. వేయిపడగలు'లో స్త్రీ పాత్రల ప్రాధాన్యం
3. అరుంధతి – ఆదర్శ స్త్రీత్వానికి ప్రతిరూపం
4. గిరిక మనస్తత్వం
5. పసిరిక – ప్రకృతితో ఏకత్వం
6. ముగింపు

## 1.ఉపోద్ఘాతం

తెలుగు నవలా సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'వేయిపడగలు' ఒక విశిష్టమైన నవల. ఇది కేవలం ఒక కుటుంబం, ఒక గ్రామం, ఒక జమీందారీ వ్యవస్థ లేదా కొన్ని వ్యక్తుల జీవితగాథ మాత్రమే కాకుండా భారతీయ సమాజం ఒక దశ నుంచి మరొక దశకు పరివర్తన చెందుతున్న సందర్భంలో సంభవించిన సాంస్కృతిక, నైతిక, ఆధ్యాత్మిక, సామాజిక పరిణామాలను బహుముఖంగా చిత్రించిన నవల.

సుబ్బన్నపేట అనే గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని సుమారు రెండు శతాబ్దాల సామాజిక పరిణామాన్ని ఈ నవలలో విశ్వనాథ చిత్రించారు. భారతీయ ధర్మవ్యవస్థ, ఆచారాలు, కుటుంబ విలువలు, పాశ్చాత్య ప్రభావం, ఆధునిక నాగరికత, సామాజిక పరివర్తన వంటి అంశాలు ఈ నవలలో పరస్పర సంబంధంతో కనిపిస్తాయి. 'వేయిపడగలు'లో భారతీయ సనాతన ధర్మాన్ని వివరిస్తూనే మన సంస్కృతి కాలగమనములో క్షీణతను ప్రధాన ఇతివృత్తంగా ఈ నవలలో చూడవచ్చు.

ఈ నవలలో పురుష పాత్రలకు ఎంత ప్రాధాన్యం ఉందో, స్త్రీ పాత్రలకు కూడా అంతే అంతర్గత ప్రాధాన్యం ఉంది. అయితే స్త్రీ పాత్రల ప్రాధాన్యం కేవలం కథను ముందుకు నడిపించడంలోనే కాకుండా, అవి కుటుంబ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వ్యవస్థకు ప్రతిరూపాలు, ధర్మానికి ప్రతీకలు, ప్రకృతికి ప్రతిబింబాలు, భోగవాదానికి సంకేతాలు, ఆధ్యాత్మిక చైతన్యానికి రూపాలు, సామాజిక పరివర్తనకు సూచికలుగా పనిచేస్తాయి.

అందువల్ల 'వేయిపడగలు'లో స్త్రీ పాత్రలను అధ్యయనం చేయడం అంటే కొన్ని స్త్రీ పాత్రల స్వభావాలను వివరించడం మాత్రమే కాదు; విశ్వనాథ సృష్టించిన భారతీయ స్త్రీ తత్త్వాన్ని అర్థం చేసుకోవడమే అని చెప్పవచ్చు.

## 2. 'వేయిపడగలు'లో స్త్రీ పాత్రల ప్రాధాన్యం

'వేయిపడగలు'లో స్త్రీలు ఒకే మూసలో కనిపించరు. ఒకవైపు ధర్మనిష్ఠ, కుటుంబపరమైన బాధ్యత, పతివ్రత్యం, త్యాగం వంటి లక్షణాలను మోసుకొచ్చే స్త్రీలు ఉంటే, మరోవైపు ఆధునికత, ఆకర్షణ, భోగాసక్తి, స్వేచ్ఛ, వ్యక్తిగత కోరికలకు ప్రతీకలుగా కనిపించే స్త్రీలు ఉంటారు. ఈ భిన్నత్వమే ఈ నవలలోని స్త్రీ ప్రపంచాన్ని సంక్లిష్టంగా చేస్తుంది. చాలా సందర్భాలలో స్త్రీని విశ్వనాథ కేవలం 'భార్య'గా చూడలేదు. ఆమెను ఒక సంస్కృతికి ప్రతీకగా కూడా చూపారు. కుటుంబంలో ధర్మం నిలవాలన్నా, తరతరాల విలువలు కొనసాగాలన్నా, ఆచార వ్యవస్థకు జీవం ఉండాలన్నా స్త్రీ పాత్ర కీలకమని ఈ నవల సూచిస్తుంది. అందుకే 'వేయిపడగలు'లో పురుషుల సామాజిక చరిత్రకు సమాంతరంగా స్త్రీల అంతరంగ చరిత్ర కూడా నడుస్తుంది.

## 3. అరుంధతి – ఆదర్శ స్త్రీత్వానికి ప్రతిరూపం

'వేయిపడగలు'లో అత్యంత ప్రాధాన్యమైన స్త్రీ పాత్ర అరుంధతి. ధర్మారావుతో పాటు అరుంధతి కూడా నవలలో ప్రధాన పాత్రగా గుర్తించబడుతుంది. అరుంధతి పాత్రను అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆమె పేరులోని ప్రతీకాత్మకతను గమనించాలి. 'అరుంధతి' అనే పేరు భారతీయ సంస్కృతిలో పతివ్రత్యం, ధర్మనిష్ఠ, నిబద్ధత, పవిత్రతలకు సంకేతం. వశిష్ఠుని సహధర్మచారిణిగా పురాణాలలో అరుంధతికి ఉన్న స్థానం భారతీయ కుటుంబ ధర్మానికి ఆదర్శంగా నిలుస్తుంది. విశ్వనాథ తన పాత్రకు ఆ పేరును ఇవ్వడం యాదృచ్ఛికం కాదు. అరుంధతి వ్యక్తిత్వంలో మూడు ప్రధాన పార్శ్వాలను చూడవచ్చు: 1. భార్యగా నిబద్ధత 2. కుటుంబ ధర్మానికి కట్టుబాటు 3. భర్త వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకునే సహచర్యం. ఆమె భర్తకు కేవలం గృహిణి కాదు; అతని జీవితంలో ఒక ఆత్మీయ సహచరి.

## 4. అరుంధతి మనస్తత్వం

అరుంధతి మనస్తత్వంలో అత్యంత ముఖ్యమైన లక్షణం ఆత్మనిగ్రహం. ఆమెకు భావోద్వేగాలు లేవని కాదు. ఆమెకు కోరికలు, బాధలు, ఆశలు, ఆందోళనలు ఉంటాయి. కానీ వాటిని బహిరంగంగా వ్యక్తం చేయకుండా, కుటుంబ ధర్మం అనే పెద్ద పరిధిలో వాటిని నియంత్రించుకుంటుంది. ఇక్కడే విశ్వనాథ స్త్రీ మనస్తత్వాన్ని ఒక ప్రత్యేక కోణంలో చూపిస్తారు. ఆధునిక మనోవిజ్ఞాన దృష్టితో పరిశీలిస్తే అరుంధతి ఒక self-regulated personality. అంటే తన వ్యక్తిగత భావోద్వేగాల కంటే కుటుంబ సమగ్రతను ముఖ్యంగా భావించే వ్యక్తిత్వం. ఆమె మనస్సులో వ్యక్తిగత కోరిక , కుటుంబ బాధ్యత , ధర్మబద్ధమైన నిర్ణయం అనే అంతర్గత క్రమం పనిచేస్తుంది. అందువల్ల అరుంధతి నిశ్శబ్దం బలహీనత కాదు. ఆమె మౌనం ఒక నైతిక శక్తి. అరుంధతి పాత్రలోని అత్యున్నత లక్షణం ఆమె భర్తతో ఉన్న సంబంధం. ధర్మారావు నవలలో 'ధర్మం'కు ప్రతిరూపంగా నిలుస్తే, అరుంధతి ఆ ధర్మానికి గృహరూపం. ధర్మారావు బయట ప్రపంచంలో ధర్మాన్ని అన్వేషిస్తాడు. అరుంధతి ఇంటి అంతరంగంలో ధర్మాన్ని జీవిస్తుంది. ఈ రెండు పరస్పరం పూర్తి చేసుకుంటాయి. అందువల్ల ధర్మారావు–అరుంధతి సంబంధాన్ని సాధారణ దాంపత్య సంబంధంగా చూడడం సరిపోదు. అది పురుష ధర్మం – స్త్రీ ధర్మంల మధ్య సమన్వయంగా కనిపిస్తుంది. ఇక్కడ విశ్వనాథ కుటుంబాన్ని ఒక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చిన్న సామాజిక వ్యవస్థగా భావిస్తున్నట్లు కనిపిస్తుంది. కుటుంబంలో ధర్మం నిలిస్తే సమాజంలో ధర్మం నిలుస్తుంది. కుటుంబంలో విలువలు క్షీణిస్తే సమాజంలోనూ అవే విలువలు క్షీణిస్తాయి. ఈ దృష్టిలో అరుంధతి పాత్ర నవల యొక్క సాంస్కృతిక నిర్మాణంలో కేంద్రస్థానాన్ని ఆక్రమిస్తుంది. అరుంధతిని ‘ఆదర్శ స్త్రీ’గా పేర్కొనడం సులభం. కానీ విమర్శక దృష్టితో చూస్తే అంతకంటే లోతుగా వెళ్లాలి. ఆమె భారతీయ స్త్రీ యొక్క ఒక సాంస్కృతిక నమూనా. ఆమెకుటుంబాన్ని కాపాడుతుంది. భర్తను అర్థం చేసుకుంటుంది. బాధ్యతను స్వీకరిస్తుంది. తన భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. సంప్రదాయాన్ని గౌరవిస్తుంది.వ్యక్తిగత ప్రయోజనం కంటే కుటుంబ ప్రయోజనానికి ప్రాధాన్యం ఇస్తుంది.

అయితే ఆధునిక స్త్రీవాద దృష్టితో చూస్తే ఈ లక్షణాలను మరో విధంగా కూడా ప్రశ్నించవచ్చు. స్త్రీ తన కోరికలను అణచుకోవడమే ఆదర్శమా?. కుటుంబం కోసం వ్యక్తిత్వాన్ని త్యాగం చేయడం గొప్పతనమా?. పతివ్రత్యం అనే విలువ స్త్రీకి మాత్రమే ఎందుకు ఎక్కువగా వర్తించాలిఇలాంటి ప్రశ్నలకు ‘వేయిపడగలు’ ప్రత్యక్ష సమాధానం ఇవ్వకపోయినా, అరుంధతి పాత్ర ద్వారా అవి పాఠకుడి ముందుకు వస్తాయి. అందువల్ల అరుంధతి పాత్రను కేవలం ప్రశంసించడం కంటే, ఆమె వెనుక ఉన్న సాంస్కృతిక భావజాలాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడం అవసరం.

5. గిరిక

గిరిక పాత్ర స్త్రీత్వంలోని మరో పార్శ్వం కనిపిస్తుంది. అరుంధతికి భిన్నమైన స్త్రీ రూపం గిరిక పాత్రలో కనిపిస్తుంది. గిరికను కేవలం ఒక వ్యక్తిగా చూడటం కంటే, ఆమె పాత్రలోని ప్రతీకాత్మకతను పరిశీలించాలి. అరుంధతి ఒక నియంత్రిత, ధర్మబద్ధమైన గృహజీవితానికి ప్రతిరూపమైతే, గిరిక స్త్రీలోని సహజత్వం, ఆకర్షణ, శృంగారం, భావోద్వేగం వంటి పార్శ్వాలను ముందుకు తెస్తుంది. ఇక్కడ విశ్వనాథ స్త్రీని ఒకే కోణంలో చూడకుండా, ఆమె వ్యక్తిత్వంలోని వివిధ స్థాయిలను చూపిస్తారు. సాధారణంగా స్త్రీలో మాతృత్వం ఉంటుంది, శృంగారం ఉంటుంది, ప్రేమ ఉంటుంది,ఆకాంక్ష ఉంటుంది,త్యాగం ఉంటుంది, స్వార్థం కూడా ఉండవచ్చు. అంటే స్త్రీ ఒకే నైతిక రంగులో ఉండదు.

**6. గిరిక మనస్తత్వం – సహజత్వం ,సామాజిక నియంత్రణ మధ్య ఘర్షణ**:

గిరిక మనస్తత్వాన్ని మనోవైజ్ఞానిక కోణంలో పరిశీలిస్తే సహజ కోరికలు మరియు సామాజిక నియమాల మధ్య సంఘర్షణ కనిపిస్తుంది. గిరిక పాత్ర ఈ బహుముఖత్వాన్ని గుర్తించడానికి సహకరిస్తుంది. సాధారణంగా ప్రతి వ్యక్తిలోనూ సహజమైన ఆకాంక్షలు ఉంటాయి. సమాజం వాటికి కొన్ని నియమాలు విధిస్తుంది. ఈ రెండింటి మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు వ్యక్తి మనస్సులో అపరాధ భావన, ఆకర్షణ, అసంతృప్తి, అసూయ, ఆత్మరక్షణ, సామాజిక భయం వంటి భావాలు ఉత్పన్నమవుతాయి. ఇక్కడ గిరిక పాత్ర కుడా ఈ మానసిక ప్రక్రియల ప్రతిరూపంగా చూడవచ్చు. ఇక్కడ విశ్వనాథ ఒక ముఖ్యమైన ప్రశ్నను పరోక్షంగా ముందుకు తెస్తారు. మనిషి సహజత్వాన్ని ఎంతవరకు నియంత్రించాలి? మరియు, నియంత్రణ లేకుండా స్వేచ్ఛను అనుసరిస్తే దాని ఫలితం ఏమిటి? ఈ ప్రశ్న ‘వేయిపడగలు’లోని మొత్తం సాంస్కృతిక సంక్షోభంతో అనుసంధానమవుతుంది.

**7. పసిరిక**

‘వేయిపడగలు’లోని విశిష్టమైన పాత్రలలో పసిరిక ఒకటి. సాధారణ స్త్రీ పాత్రకు అతీతమైన ప్రతీక. పసిరిక వంటి పాత్రలు సాధారణ మానుష ప్రపంచాన్ని దాటి ప్రతీకాత్మక స్థాయికి చేరతాయని విమర్శకుల పరిశీలనలో కూడా

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కనిపిస్తుంది. పసిరిక పాత్రను పూర్తిగా వాస్తవిక పాత్రగా అర్థం చేసుకోవడం కష్టం. ఆమె చుట్టూ ఉండే వాతావరణం, ప్రకృతితో ఆమెకున్న అనుబంధం, పాములతో సంబంధం, ఆమె ప్రవర్తన – ఇవన్నీ ఆమెను ఒక మానవేతర-మానవ సరిహద్దు పాత్రగా నిలబెడతాయి. ఈ పాత్రలో స్త్రీత్వం కంటే ప్రకృతి తత్త్వం బలంగా కనిపిస్తుంది.

## 8.పసిరిక – ప్రకృతితో ఏకత్వం

పసిరిక పాత్రలోని ప్రధాన లక్షణం ప్రకృతితో ఆమెకున్న అనుబంధం. సంస్కృత సమాజం నుంచి దూరమవుతున్న కొద్దీ మనిషి ప్రకృతితో తన సంబంధాన్ని కోల్పోతున్నాడనే భావనను నవలలోని పలు ప్రతీకలు సూచిస్తాయి. పసిరిక ఈ విషయంలో ఒక విరుద్ధ ప్రపంచానికి ప్రతినిధి. ఆమెకు ప్రకృతి పరాయి కాదు. ఆమెకు జంతువులు, పాములు, చెట్లు, నేల, అడవి – ఇవన్నీ జీవ సంబంధమైనవే. ఆమెను ఈ దృష్టిలో చూస్తే పసిరిక ప్రకృతి స్త్రీత్వానికి ప్రతీక. ఇది ఆధునిక పర్యావరణ విమర్శకు కూడా ఆసక్తికరమైన అంశం. నేటి ecocriticism దృష్టితో 'వేయిపడగలు'ను పునఃపఠనం చేస్తే, పసిరిక పాత్రను స్త్రీ–ప్రకృతి సంబంధం అనే కోణంలో కూడా అధ్యయనం చేయవచ్చు.

## 9. అరుంధతి – గిరిక – పసిరిక: మూడు స్త్రీ తత్త్వాలు

ఈ మూడు పాత్రలను ప్రతీకాత్మకంగా సమీక్షిస్తే ఒక ఆసక్తికరమైన త్రిభుజం ఏర్పడుతుంది.

అరుంధతి

ధర్మం – కుటుంబం – సంస్కృతి – నియంత్రణ

గిరిక

సహజత్వం – ఆకర్షణ – భావోద్వేగం – కోరిక

పసిరిక

ప్రకృతి – మర్మం – సహజ జీవితం – అతిమానవత్వం

ఈ మూడు పాత్రలు కలిపి స్త్రీత్వానికి ఒకే నిర్వచనం లేదని తెలియజేస్తాయి. ఈ స్త్రీ పాత్రల సమగ్ర తులనాత్మక పట్టిక

| పాత్ర | ప్రధాన స్వభావం | మనస్తత్వ లక్షణం | ప్రతీక |
|---|---|---|---|
| అరుంధతి | ధర్మనిష్ఠ | ఆత్మనిగ్రహం, నిబద్ధత | భారతీయ గృహధర్మం |
| గిరిక | సహజత్వం, ఆకర్షణ | కోరిక–సామాజిక నియమాల సంఘర్షణ | శృంగార/సహజ స్త్రీత్వం |
| పసిరిక | ప్రకృతితో ఏకత్వం | సహజ, మర్మమైన చైతన్యం | ప్రకృతి శక్తి |


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

| పాత్ర | ప్రధాన స్వభావం | మనస్తత్వ లక్షణం | ప్రతీక |
|---|---|---|---|
| ఇతర స్త్రీ పాత్రలు | కుటుంబ/సామాజిక జీవితం | పరిస్థితులకు అనుగుణమైన స్పందన | మారుతున్న సమాజం |

ఈ తులన ద్వారా స్త్రీ పాత్రలన్నీ కలసి ఒకే స్త్రీత్వాన్ని కాకుండా స్త్రీత్వపు అనేక రూపాలను ప్రతిపాదిస్తున్నాయని తెలుస్తుంది.

**వీరి తో పాటు మంగమ్మ మరియు శశి పాత్రల వైరుధ్యం కూడిన పాత్రలుగా ఉంటాయి.** అమాయకత్వం నుండి కాలప్రవాహంలో పరిణతి సాధించే 'మంగమ్మ' అమాయకురాలుగా ఉండి తన జీవితంలో వచ్చిన ప్రతిమలుపుకూ తన ప్రమేయం లేకుండానే తిరుగుతూ విధి తీసుకుపోయిన చోటికి పోతుంది. చివరకు తను చేరిన గమ్యాన్ని చూసి పశ్చాత్తాపంతో కళ్ళు తెఱచి తన మార్గం ఏమి గమ్యం ఏమి అన్నది గుర్తించగలుగుతుంది. ఆ తరువాత తన వాళ్ళకు, పరాయివాళ్ళకు, మరణానికి కూడా భయపడకుండా తాను నిర్ణయించుకున్నది రాగద్వేషాలకు గురికాకుండా చేసిపోతుంది. ఇలా మంగమ్మ ఒకవైపు ఉంటే, పాశ్చాత్య నాగరికత ప్రభావంతో లౌకిక సంపదకే ప్రాధాన్యమిచ్చి చివరకు నష్టపోయే విదేశీ పాత్ర 'శశి'. అటు తల్లిదండ్రులకు, ఇటు భర్తకు కూడా విశ్వాసంగా ఉండలేని పాత్ర. రెండింటికి చెడ్డ రేవడి యైతుంది. తల్లిదండ్రులకు, కుటుంబానికి తనే ఆధారం అని తెలిసి కూడా దూరదేశాలకు పెళ్ళి చేసుకొని వస్తుంది. ఉన్నంత వరకు కుటుంబానికి, రాచరికానికి పెద్ద సమస్యలేమీ తేకపోయినా భర్త కోలుకోలేని స్థితిలో ఉన్నప్పుడు విడిచిపెట్టిపోతుంది. అప్పుడుగూడా గౌరవం నిల్పుకోవాలని కాకుండా ధనం కూడగట్టుకోవాలనుకుంటుంది. వంశపారంపర్య సంపదకూడా పెట్టెల్లో చేర్చుకుంటుంది. హరప్ప అడిగినపుడు మనసుమార్చుకొని ఇచ్చినా, చివరకు కోటలోని మరొకరిని నమ్మి మిగిలిన మర్యాదతో పాటుడబ్బు కూడా పోగొట్టుకొని, మరోవైపు వైరుధ్యాన్ని ప్రదర్శిస్తాయి.

ఇంకా ఈ నవలలో రంగాజమ్మ, రుక్మిణమ్మ, రాజ్యలక్ష్మి, సావిత్రమ్మ, సరోజినీదేవి రత్నగిరి వంటి పాత్రలు తమ కర్తవ్యం ఏమన్నది తెలుసుకొని ఆ సమయాల్లో తగినట్టు ప్రవర్తించి వెళ్ళిపోయే పాత్రలు.

**10. ముగింపు**

విశ్వనాథ సత్యనారాయణ 'వేయిపడగలు'లో స్త్రీ పాత్రలు కథకు అలంకారాలు కావు. అవి నవల యొక్క సాంస్కృతిక, నైతిక, మానసిక, ప్రతీకాత్మక నిర్మాణానికి మూలస్తంభాలు. అరుంధతి ద్వారా భారతీయ కుటుంబ ధర్మం, పతివ్రత్యం, ఆత్మనిగ్రహం, దాంపత్య నిబద్ధతలను రచయిత ప్రతిష్ఠిస్తే, గిరిక వంటి పాత్రల ద్వారా స్త్రీలోని సహజత్వం, ఆకర్షణ, కోరిక, భావోద్వేగ సంక్లిష్టతను ముందుకు తెస్తారు. పసిరిక వంటి పాత్ర ద్వారా స్త్రీని మానవ సమాజపు సాధారణ పరిధిని దాటి ప్రకృతి, మర్మం, జీవశక్తితో అనుసంధానిస్తారు. అందువల్ల 'వేయిపడగలు'లో స్త్రీ పాత్రల అధ్యయనం ఒక ముఖ్యమైన సాహిత్య పరిశోధనా అంశం. ఈ పాత్రలను మూడు స్థాయుల్లో చూడవచ్చు:

స్త్రీగా – వ్యక్తిత్వం

గృహిణిగా – కుటుంబం

ప్రతీకగా – సంస్కృతి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఈ మూడు స్థాయిలు పరస్పరం కలిసినప్పుడు మాత్రమే విశ్వనాథ స్త్రీ పాత్రల సంపూర్ణ స్వరూపం మనకు అర్థమవుతుంది. అరుంధతి వ్యక్తిగత కోరికలను అధిగమించి ధర్మాన్ని ఎంచుకున్న స్త్రీ అయితే, గిరిక సహజ కోరికలు మరియు సామాజిక నియమాల మధ్య సంచరించే స్త్రీత్వానికి ప్రతిరూపం. పసిరిక మాత్రం మానవ సమాజపు కృత్రిమ నియమాలను దాటి ప్రకృతితో ఏకమయ్యే స్త్రీ శక్తికి సంకేతం. అందువల్ల ఈ మూడు పాత్రలను ఒకే దృష్టితో చూడలేం.

అరుంధతి – సంస్కృతికి స్మృతి.

గిరిక – సహజత్వానికి స్పందన.

పసిరిక – ప్రకృతికి ప్రతిధ్వని.

ఈ మూడు స్వరాలు కలిసినప్పుడే ‘వేయిపడగలు’లోని స్త్రీ ప్రపంచం సంపూర్ణమవుతుంది. చివరగా చెప్పాలంటే, ‘వేయిపడగలు’లో స్త్రీ పాత్రలు ఒక సమాజం యొక్క అంతరంగాన్ని దర్శించే అద్దాలు. సమాజం మారుతున్న కొద్దీ స్త్రీ జీవితం మారుతుంది; స్త్రీ జీవితం మారుతున్న కొద్దీ కుటుంబం మారుతుంది; కుటుంబం మారుతున్న కొద్దీ సంస్కృతి మారుతుంది. అందుకే ‘వేయిపడగలు’లో స్త్రీ పాత్రల పరిశీలన అనేది కేవలం పాత్ర చిత్రణ కాదు. అందుకే ‘వేయిపడగలు’లో స్త్రీ పాత్రలు కేవలం పాత్రలు కావు; అవి ఒక సంస్కృతి యొక్క అంతరంగ చరిత్రకు జీవంతమైన ప్రతిరూపాలు. అది భారతీయ స్త్రీ మనస్తత్వం, కుటుంబ వ్యవస్థ, ధర్మ భావన, సాంస్కృతిక పరివర్తన, ఆధునికతతో సంప్రదాయానికి జరిగిన సంఘర్షణ – ఈ సమస్తాన్ని అధ్యయనం చేసే ఒక సమగ్ర ప్రక్రియ.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వం – తెలుగు అకదమి 1989
2. వెయి పడగలు – విశ్వలయ – ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,( సంచిక తెలుగు సాహిత్య వేదిక Aril 18)
3. వేయి పడగలు లో స్త్రీ పాత్రలు - వ్యాసకర్త: బుసిరాజు లక్ష్మీదేవి దేశాయి,( పుస్తకం .నెట్ Dec 14)